క్లుప్తంగా

దారి మళ్లింపు



వాజేడు: మండల పరిధిలోని అరుగుంటపల్లి వద్ద పాలెం వాగు ప్రాజెక్టు కాలువ పైపులైన్ పనులు జరుగుతున్నాయని ఏఈ కార్తీక్ తెలిపారు. ఈ పనుల మూలంగా అరుగుంటపల్లి వద్ద రహదారిని మూసి వేసి డైవర్షన్ మార్గం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాజేడు నుంచి భద్రాచలం వైపు, భద్రాచలం వైపు నుంచి వాజేడు వైపు వచ్చే వాహనదారులు జాగ్రత్తగా రావాలని కోరారు. ప్రధాన కాలువ నుంచి 1.65 కిలో మీటర్ల మేర సైడ్ కాలువకు సంబంధించిన పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాజేడు, భద్రాచలం రహదారిపై ప్రయాణించే వారు అరుగుంటపల్లి వద్దకు రాగానే డైవర్షన్ తీసుకుని వెళ్లాలని కోరారు.

చెక్కుల పంపిణీ

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామ ప్రజలకు చెందిన సీఎంసహాయ నిధి లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా, మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు సోమవారం చెక్కులను అందించారు. దేరకొండ సునిత, తిరునగిరి వివేక్, శ్రీరాముల భరత్, నల్లెబోయిన శ్రీనివాస్, వెలగందుల కార్తీక్ చెక్కులు అందుకున్నవారిలో ఉన్నారు. తాటి రాజబాబు, చీదరి సుమన్, శోభన్, రమేష్, గంగారాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలను ఆదుకోవాలి



ములుగు రూరల్: నకిలీ విత్తనాల కారణంగా ఆత్మహత్యలు చేసికొని మృతి చెందిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపురం(కె) మండలం చిరుతపల్లి గ్రామానికి చెందిన రైతులు కచ్చులపు చందర్, లేకం మధు కృష్ణ సిజెంట, హైటెక్ కంపెనీలకు చెందిన మొక్కజొన్న సాగు చేసి దిగుబడి రాకపోవడంతో అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షలు పరిహారం చెల్లించాలని అన్నారు. నకిలీ విత్తనాలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.లక్ష చొప్పున పరిహారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు వెంకట్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వాసు, గొంది రమషయ్య, రత్నం ప్రవీణ్ పాల్గొన్నారు.

అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



మంగపేట: మండల పరిధిలోని మల్లూరు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 5ఎంవీఏ సామర్థ్యం కలిగిన అదనపు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్సూర్ నాయక్ ములుగు ఆపరేషన్ డీఈ పులసం నాగేశ్వరావుతో కలిసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లూరు సబ్‌స్టేషన్‌లోని మల్లూరు ఫీడర్, మంగపేట సబ్‌స్టేషన్ నుంచి బుచ్చంపేట ఫీడర్‌పై అధిక లోడు ఉన్నందున దాన్ని తగ్గించేందుకు నూతన ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 05 ఎంవీఏ సామర్థ్యం కలిగిన నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఆర్‌టీ, కన్‌స్ట్రక్షన్ డీఈ సదానందం, ప్రొటక్షన్ ఏడీఈ ప్రశాంత్‌రెడ్డి, ఏటూరునాగారం ఏడీఈ సుధాకర్, మండల ఇన్‌చార్జ్ ఏఈ కృష్ణారావు, మల్లూరు, మంగపేట లైన్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాల బ్రోచర్ల అందజేత

ములుగు: ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం నుంచి వచ్చిన నాణ్యతా ప్రమాణాల బ్రోచర్లను జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉన్నతాధికారులకు వినియోగదారుల మండలి అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం అందించారు. ఈ బ్రోచర్లలో భారత నాణ్యతా ప్రమాణాల సంస్థ అందించిన వివిధ రకాల వస్తువులు, వస్త్రాలు, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు మొదలైన ఉత్పత్తుల తయారీకి సంబంధించిన వివరాలతో ఉన్న బ్రోచర్లను ఉమ్మడి భూపాలపల్లి వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో పంపిణీ చేశారు. వినియోగ దారుల మండలి కార్యకర్తలు సంగ రంజిత్, చుంచు రమేష్, రమేష్, చల్లగురుగుల రాజు ఉన్నారు.

సంచాయక పథకం ఎక్కడ?

- కనుమరుగైన పొదుపు పథకం
- పట్టించుకోని అధికారులు
- గతంలో పలు పాఠశాలల్లో నిర్వహణ

వాజేడు: విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపును నేర్పించడంలో ఉపయోగపడే సంచాయక పథకం కనుమరుగైంది. డబ్బును ఎలా పొదుపు చేయాలి.. ఏ మేరకు ఖర్చు చేసుకోవాలి.. ఏ అవసరానికి ఎంత ఖర్చు చేయాలనే దానిపై సంచాయక పథకంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. పాఠశాలల్లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షిస్తుంటారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పించడంతోపాటు, వారితో పొదుపుచేయించేలా ప్రోత్సహించే ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రస్తుతం ఎవరూ పట్టించుకోవడంలేదు. సుమారు 20 ఏళ్ల క్రితం వరకు కొనసాగిన ఈ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించి విద్యార్థులకు ఆర్థిక అవగాహన కల్పించాలని పలువురు విద్యావంతులు కోరుతున్నారు.

పొదుపుపై అవగాహన ముఖ్య ఉద్దేశం..

తల్లిదండ్రులు వారి పిల్లల జేబు ఖర్చుల కోసం



వాజేడు ఉన్నత పాఠశాల

ఇచ్చిన డబ్బులను చిరుతిండ్లకు ఉపయోగిస్తున్నారు. దీంతో దుబారా ఖర్చుకు చిన్నప్పటి నుంచే అలవాటు పడ్డట్టు అవుతుంది. అయితే సంచాయక పథకం ద్వారా కావున పాఠశాలలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులను రూపాయి నుంచి ఎంతైనా కిడ్డీ బాక్స్‌లో వేసి రోజు వారీగా ఒక రిజిష్టర్‌లో నమోదు చేసేలా అవగాహన కల్పిస్తారు. సదరు విద్యార్థికి అత్యవసరమైతే రిజిస్టర్‌లో నమోదు చేసి కొంత ఇస్తారు. అవసరం లేని వారికి విద్యా సంవత్సరం పూర్తయిన తర్వాత వారు దాచుకున్న మొత్తం డబ్బులను పిల్లలకు అందిస్తారు. దీంతో వచ్చే సంవత్సరం మరికొంత మంది విద్యార్థులు డబ్బులను దాచుకోవడానికి అవకాశం కలుగుతుంది. ఒకరిని చూసి ఒకరు డబ్బులను పొదుపు చేసుకోవడంపై దృష్టి కేంద్రీకరించేలా సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశం. కానీ, ఈ పథకం ప్రస్తుతం ఏఒక్క పాఠశాలలో కూడా అమలు కావడంలేదు. అయితే 13 ఏళ్ల క్రితం మండల కేంద్రంలోని నాగారం పాఠశాలలో సంచాయక పథకాన్ని నాడు పాఠశాలలో పని చేసిన నాగేశ్వరరావు, రాములు అనే ఉపాధ్యాయులు నిర్వహించినా.. వారి బదిలీ తర్వాత పట్టించుకునేవారు లేకుండాపోయారు.

పథకాన్ని కొనసాగించాలి



20 సంవత్సరాల క్రితం సంచాయక పథకం ఉండేది. నేడు దాని ఊసే లేదు. ఆ పథకం ఉన్న విషయమే అందరు మర్చిపోయారు. మళ్లీ ఆ పథకాన్ని కొనసాగిస్తే విద్యార్థులకు పొదుపుపై పట్టు దొరుకుతుంది.

– స్వరూప్ సింగ్, హిందీ పండింట్, వాజేడు ఉన్నత పాఠశాల

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

ఎస్ఎస్‌తాడ్వాయి: సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి యువతకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సమ్మక్క బాలుర నిలయంలో నిర్వహించిన మాస వర్గ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, పేకాట జోలికి పోవద్దన్నారు. డ్రగ్స్ నియంత్రణ, మద్యం, గుడుంబా నియంత్రణ, సెల్‌ఫోన్ వాడకంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గిరిజన గ్రామాల్లో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని, కొత్త వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా కొత్త వారికి ఆశ్రయం కల్పిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో సంఘ విద్రోహ కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వెంటనే 100 కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాంత సంఘటన మంత్రి వేముక ఆంజనేయులు, జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు, నిలయప్రముఖ్ సాంబయ్య పాల్గొన్నారు.

అవినీతి అధికారులను కఠినంగా శిక్షించాలి

కన్నాయిగూడెం: అవినీతి అధికారులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గుండ్ల పాపారావు సోమవారం ఒక ప్రకటన కోరారు. తునికాకు బోనస్ డబ్బులను రైతులకు ఇవ్వకుండా తీసుకున్న అటవీ శాఖ రేంజ్ అధికారి బాలరాజ్‌ను శిక్షించి ఉద్యోగం నుంచి తొలగించాలని పేర్కొన్నారు. మండలంలో కొందరితో అంటకాగి అడవి నాశనం కావడానికి కారణమయ్యాడని ఆరోపించారు. అవినీతి అధికారులను శిక్షిస్తేనే మరొకరు చేయకుండా ఉంటారని అభిప్రాయపడ్డారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

గోవిందరావుపేట: భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత పాటుపడాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పస్రాలో పార్టీ కార్యాలయంలో షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సభను నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు పోరాడారని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరులని కొనియాడారు. దేశం కోసం దేశ ప్రజల విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉరికంభం ఎక్కారని గుర్తు చేశారు. కానీ, నేటి పాలకులు కులమతాల మధ్య చిచ్చు పెడుతూ భారత ప్రజలని అధోగతిపాలు చేశారని ఆరోపించారు. యువత దేశభక్తి పెంపొందించుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కొట్టే కృష్ణారావు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పిట్టల అరుణ్, మహేష్, శ్రావణ్, అశోక్, అశోక్, జీవన్, భాను ప్రసాద్, గణేష్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అంతర్గత రోడ్ల అభివృద్ధి

మంగపేట: కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల అంతర్గత రోడ్ల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. మండలంలోని రాజుపేట ఎస్సీ కాలనీలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మంగపేట మండలంలోని ఎస్సీ, ఎస్టీ గ్రామీణ ప్రాంతాల్లో సీసీరోడ్ల నిర్మాణం పనులు చేపట్టేందుకు మండలానికి రూ.3.60 కోట్లు నిధులను మంజూరీ చేయించిందన్నారు. దీనిలో రాజుపేట ఎస్సీ కాలనీలకి రూ.25 లక్షలు కేటాయించినట్లు ఆయన



పనులను ప్రారంభిస్తున్న జయరాంరెడ్డి

తెలిపారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి సీతక్క ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శివయ్య, శ్రీనివాస్, యాదగిరి, శేషగిరి, ముఖర్జి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

ములుగు: తెలంగాణ ఉద్యమకారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హామీల అమలు కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్యయాత్ర సోమవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. సంఘం జిల్లా అధ్యక్షుడు మురహరి భిక్షపతి ఆధ్వర్యంలో చైతన్యయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారులకు 250గజాల స్థలం, పింఛన్ వంటివి అందించాలన్నారు. అనంతరం హైదరాబాద్‌లో తలపెట్టిన



ములుగుకు చేరుకున్న చైతన్య యాత్ర

ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, గడ్డమీది భాస్కర్, బోరాల రాజేశ్వర్ రావు, ఏడుకొండలు, ముంజాల భిక్షపతిగౌడ్, సంజీవ, సర్దార్‌పాషా, నరేందర్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంపన్న ట్రస్టు ఆధ్వర్యంలో వైద్యశిబిరం

కన్నాయిగూడెం: ఏజెన్సీ పేద ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతోషం మరెక్కడా దొరకదని జంపన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భూక్య జంపన్న అన్నారు. సోమవారం మండలంలోని బుట్టాయిగూడెంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచికొని జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి దృష్టిలోపం ఉన్న చుట్టుపక్కల మండలాలు, గ్రామాల ప్రజలు హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటిలో వివిధ దృష్టి సమస్యలు ఉన్న వారిని గుర్తించి వారికి మందులు, కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని ట్రస్ట్ సొంత ఖర్చులతో బుస్సు ద్వారా హైదారాబాద్ కు తీసుకెళ్లారు. వారికి కంటి ఆపరేషన్‌లు ఉచితంగా చేయించి ఇంటివద్దకు తీసుకొచ్చి దింపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ జంపన్న మాట్లా



కంటిపరీక్ష చేస్తున్న వైద్యుడు

డుతూ.. నిరుపేదలకు సేవచేయడంలో సంతోషం ఉంటుందన్నారు. ప్రతీ సంపన్నుడు పేదలకు సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావిరి పద్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కావిరి చిన్నకృష్ణ, రాజు, వెంకన్న, సునార్కని మోహన్, జనగం శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.

‘సహకార సంఘంపై ఆరోపణలు సరికాదు’

ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి మండల సహకార సంఘంపై నిరాధార ఆరోపణలు సరికాదని ఆ సంఘం చైర్మన్ పులి సంపత్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అధికారులను తప్పుదోవ పట్టించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటామని హెచ్చరించారు. ఇటీవల కొందరు వ్యక్తులు కావాలనే సహకార సంఘంపై అవాస్తవ ఆరోపణలతో అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ ఆరోపణలపై అధికారులకు గతంలోనే వివరణ ఇచ్చామని, విచారణ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కమిషన్ డబ్బులు వాడుకున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని ఇది పూర్తిగా అవాస్తమన్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడాన్ని పాలకవర్గం



మాట్లాడుతున్న చైర్మన్ పులి సంపత్‌గౌడ్

ఖండిస్తుందన్నారు. ఒకరిద్దరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా పని కట్టుకొని సంఘాన్ని అప్రతిష్టపాలు చేయాలన్న ఉద్దేశంతో ఆరోపణలకు ఒడిగట్టార నే విషయాన్ని గమనించామన్నారు. తప్పుడు ఆరోపణల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని, పాలకవర్గ సభ్యుల మనోభావాలు కూడా దెబ్బతింటున్నాయన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్లు యానాల సిద్దరెడ్డి, కాయితీ లింగాచారి, రంగరబోయిన జగదీశ్, లక్ష్మయ్య, సుశీల పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్యాధికారులు సూచించారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. టీబీ వ్యాధిని అంతం చేసేందుకు అందరూ కలిసి కట్టుగా ముందుకు రావాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వాజేడు: సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఈఓ



ఎస్ఎస్‌తాడ్వాయి: ర్యాలీలో వైద్య సిబ్బంది



కన్నాయిగూడెంలో..



మంగపేట: చుంచుపల్లిలో..

గమ్ ట్యూబ్స్ గుర్తింపు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ఓ షాపులో అక్రమంగా మత్తునిచ్చే గమ్ ట్యూబ్స్‌లు పోలీసులకు సోమవారం రాత్రి లభించినట్లు సమాచారం. అయితే గమ్ ట్యూబ్స్‌లు వాడే వ్యక్తుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. వారు ఎక్కడి నుంచి కొనుగోలు చేశారు.. ఎవరు వాటిని ఎక్కువగా వినియోగిస్తున్నారే వివరాలను పోలీసులు సేకరించారు. మత్తు పదార్థాలైన గంజాయి, బ్రౌన్ షుగర్, కొకెన్‌లు వంటివే కాకుండా ప్లాస్టిక్‌ను అతికించే వాటిని సైతం మత్తుకు వాడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి మత్తపదార్థాలు ఇచ్చే ట్యూబ్స్‌లు అక్రమంగా ఎక్కడ నిల్వ ఉన్నాయని దర్యాప్తు చేస్తున్నారు.

హోల్డింగ్‌లో పలువురి బ్యాంక్ ఖాతాలు

మంగపేట: మండలంలోని పలు జాతీయ బ్యాంకుల్లోని పలువురు వినియోదారుల బ్యాంక్ ఖాతాలను సైబర్ పేరుతో బ్లాక్ చేయడంతో ఆందోళన చెందుతున్నారని సోషల్ మీడియాల్లో ప్రచారం జరుగుతోంది. మండలంలోని కమలాపురం ఎస్‌బీఐ, మంగపేటలోని యూనియన్ బ్యాంక్, రాజుపేటలోని కెనరా బ్యాంక్‌లోని పలువురి బ్యాంక్ ఖాతాల్లోకి సైబర్ నేరగాళ్ల నుంచి నగదు జమ అయినట్లు గుర్తించిన సైబర్ పోలీసులు ఖాతాలను హోల్డ్‌లో పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఖాతాదారులు సోమవారం బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేసేందుకు వెళ్లగా అకౌంటు బ్లాక్ చేసిన విషయం వెలుగు చూసినట్లు సమాచారం. ఈ విషయంపై సంబంధిత బ్యాంక్ మేనేజర్లను వివరణ కోరగా.. కొందరి అకౌంట్లు బ్లాక్ అయిన విషయం నిజమేనని.. పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే స్థానిక పోలీసులు లేదా.. సైబర్ పోలీసులను సంప్రదించాలడం కొసమెరుపు.

వ్యక్తి మృతి

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీరాపురం గ్రామ సమీపంలో లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఉప్పేడు వీరాపురానికి చెందిన గోపాల్(45) ఉప్పేడు నుంచి ఆర్ అండ్‌బీ ప్రధాన రహదారిపై నడుచుకుంటూ ఇంటికి వస్తున్నాడు. కాగా, పంచాయతీ కార్యాలయం సమీపంలో గోపాల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వైపు నుంచి వస్తున్న ఇసుక లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు.

కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి

వెంకటాపురం(కె): విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలోకి కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు సమ్మక్క మాట్లాడుతూ.. ధరలకు అనుగునంగా కోడిగుడ్ల ధరను ప్రభుత్వం చెల్లించనందున ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలని అన్నారు. మెనూ చార్జీలు విద్యార్థికి రూ.25 చెల్లించాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులను తొలగించకుండా జీఓ విడుదల చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు. ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నాలో కార్మికులు పాల్గొంటారని వినతి పత్రంలో పేర్కొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రం సమీపంలోని కామారం గ్రామానికి చెందిన పాయం చిన్న నారాయణ ఇటీవల మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య సోమవారం పరామర్శించారు. చిన్ననారాయణ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మణుగూరు మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కొమరం పాపారావు, స్టోర్స్ డీలర్ అసోసియేషన్ నాయకురాలు ఈశ్వరమ్మ, అనంతరాములు, రేగ సూర్యనారాయణ, పాయం కోటి, చందు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ


మంగపేట: కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. మండలంలోని బాలన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దన్నూరి పోతురాజు కుమారుడు దన్నూరి సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం జరిగిన నిర్వహించిన దశదిన కార్యక్రమాన్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున రూ.15,000 సాయంగా అందచేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అయ్యోరి యానయ్య, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, శేషగిరి, సురేందర్, భగవాన్‌రెడ్డి, చిలకమర్రి శ్రీనివాస్, కాంతారావు, రాంబాబు, హరికృష్ణ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న పొదెం వీరయ్య

‘పెసా’ గ్రామసభ

వాజేడు: షెడ్యూల్ తెగ ప్రత్యేక అభివృద్ధి నిధులు(ఎస్‌టీఎస్‌డీఎఫ్) పథకం కింద బోర్ల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక కోసం సోమవారం నాగారం గ్రామ పంచాయతీలో పెసా గ్రామసభను పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) పీఓ చిత్రా మిశ్రా ఆదేశాల మేరకు ఈ పెసా గ్రామ సభలను నిర్వహించి పలు విషయాలను లబ్ధి దారులకు తెలియజేశారు. విద్యుత్ లైన్‌కు సమీపంలో రెండెకరాలకు తక్కువ కాకుండా భూమి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



నాగారంలో నిర్వహిస్తున్న గ్రామసభ

వ్యక్తి మృతదేహం లభ్యం

ఎస్ఎస్‌తాడ్వాయి: ఫిబ్రవరిలో జరిగిన మినీ మేడారం జాతరలో తప్పిపోయిన వ్యక్తి మృతదేహం అడవిలో సోమవారం లభ్యమైనట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా ఖానాపురం మండలానికి చెందిన జబ్బ సారంగం (60) ఫిబ్రవరి 13న కుటుంబ సభ్యులతో మేడారం జాతరకు వచ్చి తప్పిపోయాడు. ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మతిస్థిమితం లేక చాలాసార్లు ఇంటించి వెళ్లిపోయేవాడని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. తప్పిపోయిన సారంగం అడవిలో తిరుగుతూ నీరు, ఆహారం లేకపోవడంతో మృతి చెంది ఉండోవచ్చని ఎస్సై తెలిపారు. మృతదేహం లభ్యమైన ప్రదేశంలోనే పోస్టుమార్టం చేయించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



సారంగం (ఫైల్)